# స్కాంల కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు



మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీకి భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు, కార్యకర్తలు




బోడుప్పల్‌లో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

- బీఆర్‌ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో మంత్రి మల్లారెడ్డి
- భారీగా తరలివచ్చిన స్థానికులు



ర్యాలీకి ప్రత్యేక అతిథులుగా హాజరైన మల్లారెడ్డి హెల్త్‌సిటీ చైర్మన్ డాక్టర్ భద్రారెడ్డి, డాక్టర్ ప్రీతిరెడ్డి

బోడుప్పల్, అక్టోబర్21: దశాబ్దాల పాటు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం బోడుప్పల్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని స్థానిక పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బోడుప్పల్ ప్రధాన కూడలి, అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు వేలాది మందితో ర్యాలీ నిర్వహించారు.

### మరోసారి ఆశీర్వదించండి: మంద

మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన మంత్రి చామకూర మల్లారెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బోడుప్పల్ నగరపాలక సంస్థ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి కోరారు. బోడుప్పల్ కార్పొరేషన్‌గా రూపాంతరం చెందిన తరువాత రూ.250కోట్ల నిధులతో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో బోడుప్పల్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన మంత్రి మల్లారెడ్డిని అత్యధిక మెజార్టితో గెలిపించాలని ఆయన కోరారు.

### బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజలు ఫిదా..

దేశంలో ఎక్కడాలేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ప్రజా మ్యానిఫెస్టుకు ప్రజలు ఫిదా అవుతున్నారని బోడుప్పల్ నగరపాలక సంస్థ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బీదల కష్టాను తీర్చడానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం మానవీయ కోణంలో సీఎం కేసీఆర్ రూపొందించిన 2023ఎన్నికల మ్యానిఫెస్టోకు ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సారి మంత్రి మల్లారెడ్డి భారీ మెజార్టీని సాధించి చరిత్ర సృష్టిస్తారని ఆయన జోస్యం చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, స్థానిక కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాలకృష్ణ, నాయకులు రాంచంద్రారెడ్డి, చక్రపాణిగౌడ్, బొమ్మక్ బాలయ్య, కృపాసాగర్,కీర్తన్‌రెడ్డి, మోతెరాజు, శత్రజ్ఞ, పాండురంగ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజలకు భరోసా..




అన్నోజిగూడలో బీఆర్‌ఎస్ కార్యాలయంలో మ్యానిఫెస్టో పత్రాలను ఆవిష్కరిస్తున్న సురేందర్ రెడ్డి

ఘట్‌కేసర్,అక్టోబర్21:బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో రాష్ట్ర ప్రజలకు భరోసాగా నిలుస్తుందని పోచారం మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను విడుదల చేసి మున్సిపాలిటీ పరిధిలోని 18వార్డుల్లోని ప్రజలకు చేరేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్,బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలేష్,ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్,కౌన్సిలర్లు హరిప్రసాద్‌రావు, సాయిరెడ్డి,బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



దేవిశరన్నవ రాత్రుల్లో భాగంగా కీసరగుట్టలో అమ్మవారు శ్రీ మహా లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనం

# ఘనంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు



బోడుప్పల్ పరిధి ద్వారకానగర్‌లోని కొమురమ్మ ఆలయంలో లలితాపరమేశ్వరిగా అమ్మవారి దర్శనం



### నిమిషాంబికాదేవికి మంత్రి పూజలు

దేవిశరన్నవ రాత్రుల్లో భాగంగా బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని పెంటారెడ్డి కాలనీలో కొలువైన శ్రీ మాతా నిమిషాంబికాదేవి ఆలయంలో మంత్రి చామకూర మల్లారెడ్డి పత్యేకపూజలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయం చేకూరాలని మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్లు సామల బుచ్చిరెడ్డి, జక్కా వెంకట్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి పాల్గొన్నారు.

–బోడుప్పల్, అక్టోబర్21

మాతా నిమిషాంబికాదేవి ఆలయంలో భక్తులకు అన్నదానం చేస్తున్న మంత్రి





శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం మేడ్చల్ పట్టణ పరిధిలోని గడిమైసమ్మ తల్లిని రాజరాజేశ్వరీ దేవీగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజున భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. -మేడ్చల్, అక్టోబర్ 21



రాంపల్లి మహంకాళి ఆలయంలో శ్రీ మహంకాళిదేవి ఆలంకరణలో అమ్మవారు



తూంకుంటలోని గాయత్రి అమ్మవారిని అన్నపూర్ణదేవి అలంకరణ